ఈనాడు
జోగులాంబ గద్వాల
బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు



గద్వాల బాలభవన్ విద్యార్థుల ప్రదర్శన

నడిగడ్డను ప్రగతిబాట పట్టిస్తాం

- ప్రాజెక్టుల పూర్తితో జోగులాంబ జిల్లా సస్యశ్యామలం
- తుమ్మిళ్ల ఎత్తిపోతలతో ఆర్డీఎస్ చివరి వరకు సాగునీరు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కులవృత్తులకు చేయూత
- పంటల నిల్వలకు ప్రతి మండలంలో గోదాముల నిర్మాణం
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- జిల్లా కేంద్రంలో వైభవంగా స్వాతంత్ర్య దిన వేడుకలు



ప్రసంగిస్తున్న మంత్రి తలసాని



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని, చిత్రంలో కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ, ఎస్పీ విజయ్‌కుమార్

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : నడిగడ్డ అయిన జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతిబాటన నడిపించటమే రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం గద్వాలలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ఉన్న గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు నీటి వనరులు పుష్కలంగా ఉన్నా ప్రాజెక్టుల కింద, ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు దశాబ్దాలుగా నీరు అందటం లేదన్నారు. తుమ్మిళ్ల ఎత్తిపోతలతోపాటు అన్ని పథకాలను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. గతేడాది అక్టోబర్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాను ప్రగతిబాట పట్టేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని, ఈ దిశగా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు చేయూత : 2017-18లో జిల్లాలోని 260 మహిళా సంఘాలకు రూ. 15.30 కోట్ల విలువైన రుణాలను అందించినట్లు మంత్రి చెప్పారు. రుణమాఫీ కింద జిల్లాలోని 81,520 మంది రైతుల ఖాతాల్లో రూ. 275.40 కోట్లను జమచేశామన్నారు. మిగిలిన రైతులకు కూడా చెల్లిస్తామని తెలిపారు. 758 మంది రైతులకు రూ. 1.80 కోట్ల రాయితీతో వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశామన్నారు. చేనేత సహకార సంఘాలకు వర్కింగ్ క్యాపిటల్‌గా రూ. 1.55 కోట్ల రుణసౌకర్యం, ముద్ర యోజన ద్వారా 300 మంది చేనేత కార్మికులకు రూ. 1.50 కోట్ల రుణాలను అందించినట్లు చెప్పారు.

గొర్రెల పంపిణీలో నాల్గో స్థానం : గొర్రెల పంపిణీకి జిల్లాలో 181 సొసైటీలలో మొదటి విడతగా 10,827 మందిని, రెండో విడతలో 10,781 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో రూ. 29 కోట్లతో 3,094 గొర్రెల యూనిట్లను చేశామన్నారు. పంపిణీలో జిల్లా రాష్ట్రంలో నాల్గోస్థానంలో నిలిచింది పేర్కొన్నారు.

జల వనరుల అభివృద్ధికి పెద్దపీట : మిషన్ కాకతీయ ద్వారా జిల్లాలో మూడు దశల్లో 271 చెరువులను అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు. మిగిలిన చెరువుల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. గద్వాల మండలం సంగాల, అయిజ

..మిగతా 3లో



గద్వాల : అబ్బురపరచిన కేరళ సంప్రదాయ నృత్య ప్రదర్శన

జాతి పండగ.. మది నిండుగా 8,9లో..

ప్రణాళిక లేని చదువులు 11..

కార్డులు ఎక్కువ.. కూలీలు తక్కువ 15లో..

అతివకు భరోసా

- బాధితులకు దన్నుగా ప్రత్యేక కేంద్రం
- ప్రతిపాదనలు పంపించిన పోలీసుశాఖ

రోడ్డు మీద ఆకతాయిలు వేధించినా.. అత్యాచారం జరిగినా.. భర్త, అత్తింటి వారు వేధించినా.. భయంతో పోలీసు స్టేషన్‌కి వెళ్లని మహిళలు ఎంతో మంది.. ఈ భయాన్ని తొలగించేలా.. బాధితులు తమ సమస్యలను నిస్సంకోచంగా చెప్పుకొనేలా సఖి - భరోసా కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.. పసిపిల్లల నుంచి అన్ని వయసుల మహిళలకు ఎదురయ్యే రకరకాల సమస్యలకు పరిష్కారం దొరికేలా ఈ కేంద్రం రూపుదిద్దుకోనుంది.. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలను పంపించింది..

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

నిర్భయ కేసు తరవాత దేశంలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది. అత్యాచార బాధితులకు సంబంధించి మన విచారణ విధానాన్ని రీ విక్టిమైజేషన్ ఆఫ్ విక్టిమ్ అని అంటారు. అర్థం అయ్యేలా చెప్పుకోవాలంటే ఒక అత్యాచారానికి గురైన అమ్మాయి మొదట పోలీసులకు తనకేం జరిగిందో చెప్పాలి. ఆ తరవాత వైద్యులకు.. అదయ్యాక న్యాయవాదులకు, ఆపై మేజిస్ట్రేట్‌కు ఇలా చేయడం వల్ల మళ్లీ మళ్లీ ఆమెలోని గాయాన్ని రేపడమే అవుతుందని అధికారులు భావించారు. దీని కారణంగా వారిలో మానసికమైన కుంగుబాటు వస్తుంది. ఈ విధానానికి స్వస్తి పలికి అందరిని ఒకే గొడుగుకిందకు తీసుకురావాలనే ఆలోచనతో భరోసా కేంద్రాన్ని

..మిగతా 3లో





ఉమ్మడి జిల్లా పరిధిలోని ఒకే ఒక్క మహిళా పోలీసు స్టేషన్

ఈ ఏడాది జులై వరకు మహిళలపై నమోదైన కేసులు..

- కట్నంకోసం వేధింపులు : 1
- కట్నం వేధింపులు భరించలేక ఆత్మహత్యలు : 2
- ఆత్మహత్యకు ప్రేరేపించడం : 12
- వేధింపులు : 89
- మహిళల హత్యలు : 5
- అత్యాచారం : 44
- అపహరణలు : 19

గాంధీ ఆశయ సాధనకు పాటుపడదాం : జడ్పీ ఛైర్మన్


గాంధీ విగ్రహం ఎదుట నివాళి అర్పిస్తున్న జడ్పీ ఛైర్మన్, సిబ్బంది

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : జాతి నిర్మాణం కోసం మహాత్మగాంధీ కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్తు కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఎగరేసి ఆవరణలోని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడు దేశం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి గుర్తింపు సాధించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో డి.కొమరయ్య, డీపీవో వెంకటేశ్వర్లు, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ అశోక్, ఎంపీడీవో మొగులప్ప, ఎంపీపీ సావిత్రి, జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిత్రం.. భళారే విచిత్రం


పౌర పాత్రికేయం

పరవశింపజేసే అందాలు పాలమూరు సొంతం. ఇక్కడి ప్రజల జీవన విధానం శ్రమజీవన సౌందర్యానికి చిహ్నం. కట్టిపడేసే అందాలను.. ప్రజల జీవన శైలిని మీ చరవాణులు, కెమెరాల్లో బంధించాలనుకుంటున్నారా? ఇంకేం ఆలస్యం.. స్పందించండి. ఆహ్లాదపరచే ప్రకృతి, శ్రమజీవుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలను తీసి వాటి వివరాలతో ఈ నెల 18 సాయంత్రం 5 గం॥లోగా మాకు పంపండి. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 19న మంచి వ్యాఖ్యానంతో మేం ప్రచురిస్తాం.

గమనిక : పాలమూరులో తీసిన ఫొటోలనే పంపాలి. ఎంపిక చేసిన, మనసును కట్టిపడేసే కొన్ని ఫొటోలనే ప్రచురిస్తాం. ఫొటో తీసిన ప్రాంతం, సందర్భం, తీసిన వారి చరవాణి సంఖ్యను మెయిల్‌లో విధిగా పంపించాలి.

పంపాల్సిన చిరునామా :
email : mbnr.eenadu@eenadu.in

ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి : సీఐటీయూ


సమావేశంలో మాట్లాడుతున్న కురుమూర్తి

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా వివిధ బస్సు డిపోల్లో పని చేస్తున్న అద్దె బస్సుల ఆర్టీసీ కార్మికుల సమస్యలను సాధించడానికి, వారి హక్కుల కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా అనేక మంది కార్మికులు అద్దె బస్సుల్లో తక్కువ వేతనంపై ఆధారపడి పని చేస్తున్నారని తెలిపారు. బస్సుల యాజమాన్యాలు మాత్రం తమ బస్సులను ఆర్టీసీ సంస్థలో పెట్టి లాభాలను గడిస్తున్నారని అన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు వైద్య సదుపాయాన్ని కల్పించాలని, వారి వేతనాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరాంజనేయులు, నాయకులు శ్రీను, రాములు, వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు సంప్రదాయాలకు నిలయాలు : ఎమ్మెల్సీ

కల్వకుర్తి, న్యూస్‌టుడే : గ్రామాలు సంస్కృతీ, సంప్రదాయాలకు నిలయాల వంటివని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి వెర్రితలలు వేస్తున్న నేటిరోజుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నవి గ్రామాలేనని వివరించారు. గ్రామాల్లో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తుందని అర్హులు వీటివని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి సుల్తాన్‌కు ముఖ్యమంత్రి సహాయనిధిక ఇంద రూ. 9,500, వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన రాములమ్మకు రూ. 5 వేల చెక్కును అందజేశారు.

పరిహారంలో అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తాం : ఐకాస

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లా ప్రజలకు నీళ్లు, నిర్వాసితులకు అందించే పరిహారం విషయంలో జరిగే అన్యాయాన్ని వివరిస్తామని రాజకీయ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి 27 వరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాలతోపాటు మండలాల్లో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీన ధర్నాలు నిర్వహించి రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

18 నుంచి వ్యక్తిగత సెలవుపై ఎస్పీ


మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : ఈ నెల 18 నుంచి ఎస్పీ రెమారాజేశ్వరి వ్యక్తిగత సెలవుపై వెళ్తున్నారు. నెలరోజుల పాటు సెలవు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం సెలవుపై పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తిరిగి వచ్చేంత వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలను నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్‌కు ఇచ్చే అవకాశం ఉంది. అయితే రెగ్యులర్ ఎస్పీని కూడా ఇచ్చే అవకాశం ఉందనే చర్చలు సాగుతున్నాయి. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఉత్తమ అధికారుల సేవలకు సత్కారం

జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్కరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా పురస్కారాలను ప్రదానం చేశారు. శాఖల వారీగా పురస్కారాలు అందుకున్న ఉత్తమ అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.. - గద్వాల కలెక్టరేట్, మానవపాడు



మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సుభాష్ నాయుడు(తహశీల్దార్, గద్వాల), రవికుమార్ లింగం (సీసీ కలెక్టరేట్), శ్రీనివాసులు (ప్రిన్స్‌పల్), లక్ష్మయ్య (జేపల్ ఎంపటీ గట్టు), భవానీ (పీజీటీ గట్టు), శ్రీనివాసులు (ఆర్‌ఏ గట్టు), డా.అశోక్‌కుమార్ (ఏడీ పంశువర్ధక శాఖ), డా.వెంటకరాజు (వెటర్నరీ), డా.రమేష్ (వెటర్నరీ గట్టు), డా.రమేష్(వెటర్నరీ ఉప్పేర్), డా.నరేష్‌కుమార్ (వెటర్నరీ మల్దకల్)



శంకరయ్య (వెటర్నరీ, ఇటిక్యాల), శిరీష (వెటర్నరీ, మారమునగల), హరిత (పశుసంవర్ధక శాఖ, జల్లాపురం), వెంకటనారాయణ (పశుసంవర్ధక శాఖ, ఉండవల్లి), మోహన్‌రెడ్డి (పశుసంవర్ధక శాఖ, ధరూర్), ఊర్మిళ (ఏడబ్ల్యూటీ రేపల్లి), కొండన్న (108 ఈఎంటీ గద్వాల), శ్రీనివాసులు(108 ఈఎంటీ గద్వాల), రమేష్(108 పైలెట్ గద్వాల), శ్రీనివాస్‌రెడ్డి (108 పైలెట్ గద్వాల్), రవి (ఈఎంఈ గద్వాల), సుదర్శన్‌గౌడ్(ఫైర్‌మెన్, గద్వాల), ఎండీ జహంగీర్ (డ్రైవర్, ఆపరేటర్ గద్వాల)



నరేష్‌గౌడ్ (ఫైర్‌మన్, గద్వాల), ఎండి గౌస్‌పాషా (ఫైర్‌మన్,గద్వాల),శ్రీనివాస్ (ఎస్‌ఐ, గద్వాల), హనుమంతు (పీసీ, గద్వాల), చంద్రయ్య (పీసీ, మల్దకల్), అబ్దుల్ వాహిద్ (పీసీ, గద్వాల), రాఘవేందర్ (ట్రాఫిక్ హోంగార్డు, గద్వాల), శ్రీనివాస్‌రెడ్డి (డీపీవో పర్యవేక్షకులు, గద్వాల), మనోరమ (ఏఎన్ఎం, ఇటిక్యాల), కరుణ (ఏఎన్ఎం, వడ్డేపల్లి), సుభాషిణి (ఆశా కార్యకర్త, గద్వాల)



సంతోషిమాత (ఆశా కార్యకర్త, కొర్విపాడు), ప్రశాంతి (ఏడబ్ల్యూటీ పెద్దపల్లి), అరంజ్యోతి (ఏడబ్ల్యూటీ, ఉట్కూరు), వెంకటమ్మ (సర్పంచి, లింగన్‌వాయి), మైముదబేగం(ఎఫ్‌ఏ, సాసనూల్, ఇటిక్యాల) తిరుమలేశ్ (పీఎస్, గుడిదొడ్డి), విజయలక్ష్మి (విద్యాశాఖ పర్యవేక్షకులు, గద్వాల), కె.జి.బాబు (ఉప ఇంజినీర్, మిషన్ భగీరథ), అచ్చన్న (ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గద్వాల), రాజు (సీనియర్ అసిస్టెంట్, గద్వాల)



నాగలక్ష్మి (ఎఫ్‌ఏ, గుడిదొడ్డి)

అతివకు భరోసా

(మొదటిపేజీ తరవాయి) ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ పని చేసే సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఎవరూ అమర్యాదగా మాట్లాడేందుకు అవకాశం ఉండదు. మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసులు పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైన తరవాత భరోసా కేంద్రానికి వస్తాయి. మొత్తంగా పాత విధానానికి స్వస్తి పలికేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకు మహబూబ్‌నగర్‌లో మాత్రమే ఒక మహిళా ఠాణా ఉంది. ఇక్కడ ఎక్కువ కేసులు వస్తున్నాయి. నాలుగు జిల్లాల్లో కూడా సఖి-భరోసా కేంద్రాలు ఏర్పాటైతే మహిళలు వచ్చి ఫిర్యాదు చేయడంతోపాటు సత్వరంగా న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

- కేంద్రంలోకి బాధితులు వచ్చిన వెంటనే మనోవికాస నిపుణుడు బాధితురాలితో మాట్లాడి వారికి జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరిస్తారు. ఆ తరవాత ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.
- కేంద్రంలో ఎస్ఐ లేదా ఏఎస్ఐ ర్యాంకు అధికారి ఉంటారు. అక్కడ కేసుల నమోదు, బాధితుల వాంగ్మూలం నమోదు, ఛార్జిషీట్ వేసి న్యాయ విచారణ వరకు ఈమె సహకరిస్తారు. ఇతర శాఖలను సమన్వయం చేసి ఆమెకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తారు.
- ప్రాథమిక విచారణ వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ నుంచి తెలుసుకుంటారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాల సహకారం కూడా తీసుకుంటారు.
- బాధితురాలి పరిస్థితులకు అనుగుణంగా న్యాయ సహాయం కావాలంటే న్యాయ సహాయం, వైద్య సహాయం అవసరమైతే వైద్య సహాయం అందిస్తారు. తాత్కాలికంగా ఉండేందుకు సదుపాయం అవసరమైతే ప్రభుత్వ శాఖల పరిధిలో అందిస్తారు.
- బాధితురాలు న్యాయస్థానానికి వెళ్లేందుకు ఇష్టపడకపోతే కేంద్రం నుంచే విచారణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో బాధితురాలు పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.
- కేంద్రం నిర్వహణ మొత్తం కాగిత రహితంగా జరగనుంది. ప్రతి కేసుకు ఒక ఐడీ ఇస్తారు. దాని ఆధారంగా కేసు పురోగతిని ఆన్‌లైన్‌లో తెలుసుకునేందుకు వీలు ఉంటుంది.

కేంద్రం నిర్వహణకు నిధులు : మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు కొత్తగా ఏర్పాటు అయిన వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో సైతం ప్రతిపాదనల్లో కోరారు. శాఖలకు సంబంధం లేకుండా ప్రభుత్వ భవనంలో దీనిని నిర్వహించాలని కోరారు. జిల్లా కేంద్రాల్లో నిర్వహించే కేంద్రం నిర్వహణకు కూడా ప్రతిపాదనల్లో నిధులు కోరారు. ప్రతి ఏడాది కేంద్రం నిర్వహణ కోసం రూ.18 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్రంలో వసతులు కల్పించేందుకు రూ.7 లక్షలను కోరారు.

కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ : కేంద్రం పర్యవేక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా ఎస్పీ కార్యదర్శిగా, సభ్యులుగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడు, ప్రధాన వైద్యాధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ముగ్గురు సంఘ సేవ చేసేవారిని సభ్యులుగా తీసుకుంటారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సైతం సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కేంద్రం నిర్వహణ సాగుతుంది.

ప్రతిపాదనలు పంపించాం : మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు కొత్తగా ఏర్పడిన వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో కూడా సఖి-భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను పంపించాం. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంతో కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనల్లో కోరాం. హైదరాబాద్‌లోని భరోసా కేంద్రం తరహా వీటి పనితీరు ఉంటుంది. వాటి ఏర్పాటు ద్వారా మహిళలు వారికి జరిగిన అన్యాయాన్ని నిర్భయంగా వచ్చి చెప్పుకొనేందుకు అవకాశం ఉంటుంది. కొంతమందిలో పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటే భయం ఉంటుంది. అలాంటి వారికి ఇలాంటి కేంద్రం భరోసా కల్పించడంతోపాటు న్యాయం జరిగే విధంగా చూస్తుంది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. *- రెమా రాజేశ్వరి, జిల్లా ఎస్పీ*

అలంపూర్‌లో నేడు పెద్ద కిస్తీ

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ పట్టణంలో షా అలీ పహిల్వాన్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఆసక్తిగా ఎదరుచూసే పెద్ద కిస్తీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానున్నదని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు మొక్కులను తీర్చుకునేందుకు పెద్ద గిన్నెల్లో ప్రసాదాలను ఎద్దుల బండ్లపై తీసుకవచ్చి దర్గా సమీపంలోని రాతి పడవలో నింపుతారు. దానిని తీసుకునేందుకు పహిల్వాన్లు పడే పోటీని తిలకించేందుకు భక్తులు ఉత్సాహం చూపుతారు. పెద్ద కిస్తీ సందర్భంగా 80 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ బాలకోటి తెలిపారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ బైరాపురం చౌరస్తా నుంచి అలంపూర్ వరకు రాకపోకలను నియంత్రిస్తున్నారు. ఉర్సుకు వచ్చే భక్తులకు ప్రథమ చికిత్స కేంద్రం సిద్ధం చేసినట్లు మండల విస్తరణ అధికారి లక్ష్మికాంత్ తెలిపారు. ఉర్సు సందర్భంగా రాయచూర్ చౌరస్తా నుంచి అలంపూర్ వరకు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డీఎం మురళీధర్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల నుంచి అదనపు బస్సులు నడుపుతున్నామన్నారు.

ప్రొటోకాల్ పాటించనందునే హాజరు కాలేదు : డీకే అరుణ

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు స్థానిక ఎమ్మెల్యేనైన తన పేరును ఆహ్వాన పత్రంలో చేర్చలేదని డీకే అరుణ మండిపడ్డారు. సోమవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిదులకు కనీస మర్యాద, ప్రొటోకాల్‌ను పాటించాలన్న ఆలోచన చేయడం లేదన్నారు. ఈ కారణంగానే తాను కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన వేడుకలకు హాజరు కాలేదని ఆమె పేర్కొన్నారు.

నడిగడ్డను ప్రగతిబాట పట్టిస్తాం

(మొదటిపేజీ తరవాయి) మండలం బింగిదొడ్డి చెరువులను మినీ ట్యాంక్ బండ్‌లుగా మార్చేందుకు నిధులను మంజూరుచేశామన్నారు. జిల్లాలో 319 గ్రామాలు, పురపాలికల్లో శుద్ధజలాన్ని అందించేందుకు రూ.700 కోట్ల అంచనాతో చేపట్టిన పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఈ ఏడాదిలో 40 లక్షల చేపపిల్లల విత్తనాన్ని చెరువుల్లో వదలనున్నట్లు చెప్పారు. రూ. 10.53 కోట్లతో 259.33 ఎకరాలను కొనుగోలు చేసి 97 మంది నిరుపేదలకు పంపిణీ చేసినట్లు చెప్పారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి : జిల్లాలో బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్చేందుకు కోహర్ట్ ప్రణాళిక రూపొందించి, ఎంవీఎఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వార అమలు చేస్తున్నామన్నారు. వయోజన విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ బాలికలకు అలంపూర్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను ప్రారంభించామన్నారు. జిల్లాలో 5 షాదిఖానాల నిర్మాణాలకు రూ. 48.30 లక్షలను మంజూరు చేశామన్నారు.

అభివృద్ధి పనులకుకు నిధులు : జిల్లాలో 763 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 3,551.90 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. 34 పంచాయతీ భవనాలకు రూ. 442.0 లక్షలు, మహిళా సమాఖ్య భవనాలకు రూ. 260 లక్షలు మంజూరు చేశామన్నారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకు రాలేదని, కలెక్టర్ చొరవతో త్వరలోనే చేపడతామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ, ఎస్పీ విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు బండ్ల లక్ష్మీదేవి, విష్ణువర్ధన్‌రెడ్డి, డీఆర్వో వేణుగోపాల్ పాల్గొన్నారు.

మాధవస్వామి గుట్టపైన ప్రత్యేక పూజలు

వడ్డేపల్లి (శాంతినగర్), న్యూస్‌టుడే : వడ్డేపల్లిలోని మాధవస్వామి గుట్టపైన కృష్ణాష్టమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు మంగళవారం జరిగాయి. స్వామి వారి ఉత్సవ విగ్రహంతో గుట్టపై నుంచి గ్రామం వరకు ఊరేగింపు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

అలంపూర్

మంగళవారం నాటి కూరగాయల ధరలు



అయిజ, న్యూస్‌టుడే : కూరగాయలు - రూ. లలో, టమాట - 50, వంకాయ - 60, బంగాళ దుంప - 50, పచ్చిమిర్చి - 60, బెండకాయ - 50, బీరకాయ - 30, దోసకాయ - 40, చిక్కుడు - 60, గోకరకాయ - 50, బీన్స్ - 50, దొండకాయ - 50

చిన్న కిస్తీలో చిన్నారుల సందడి



తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ప్రార్థనలో డీఆర్వో, తహశీల్దార్, ఓవైసీ, మతపెద్దలు



కిస్తీ వద్ద చిన్నారుల కోలాహలం

భారీగా వెలసిన దుకాణాలు

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ పట్టణంలో షా అలీ పహిల్వాన్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం చిన్న కిస్తీలో చిన్నారుల సందడి నెలకొంది. భక్తులు తరలి వచ్చి దర్గాలో ప్రసాదాలను సమర్పించి రాతి పడవలో వేస్తే ఆ ప్రసాదాన్ని చిన్నారులు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో దుకాణాలు వెలిశాయి. రంగులరాట్నం, బైక్ రేసింగ్ వంటివి చిన్నారులను ఆకట్టుకున్నాయి. ఉర్సు సందర్భంగా దర్గాకు వచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో సందడినెలకొంది.



రంగుల రాట్నం వద్ద చిన్నారులు

గంధంతో భారీ ఊరేగింపు

పట్టణంలో షా అలీ పహిల్వాన్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 11 గంటలకు ఉర్సు నిర్వాహకులు అహ్మద్ ఓవైసీ ఖాద్రి మత పెద్దల ఆధ్వర్యంలో శారద పాఠశాల నుంచి తహశీల్దార్ కార్యాలయానికి గంధం తీసుకొచ్చి ప్రార్థనలు చేశారు. డీఆర్వో వేణుగోపాల్ కుటుంబ సమేతంగా హాజరై గంధం చిన్న దర్గాకు భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. మళ్లీ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి పెద్ద దర్గాకు తెల్లవారుజామున 5 గంటలకు చేరుకొని గంధం సమర్పించారు. డీఎస్పీ బాలకోటి, సీఐ సురేష్, ఎస్సై ప్రవీణ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. తహశీల్దార్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చీరల వేలంతో రూ. 32 వేల ఆదాయం

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ జోగులాంబ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను మంగళవారం వేలం పాట నిర్వహించారు. 205 చీరలకు రూ. 32,700 ఆదాయం సమకూరినట్లు ఈవో గురురాజ తెలిపారు. వరుస సెలవులతో మూడు రోజుల నుంచి అలంపూర్ ఆలయాలు భక్తుల రద్దీతో అగుపించాయి. స్వామి వారికి స్పర్శ దర్శనం, అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, త్రిశతి, ఖడ్గమాల, తదితర పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మకు మహిళలు ప్రత్యేక పూజలు చేసుకున్నారు.

కారు ఢీకొని యువతి మృతి

శాంతినగర్, న్యూస్‌టుడే : కారుఢీకొన్న ప్రమాదంలో యువతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

శాంతినగర్‌లో మంగళవారం సాయంత్రం రోడ్డు పక్కన నిలిచి ఉన్న యువతి నిర్మల (21)ను ఇదే గ్రామానికి చెందిన కారు ఢీకొట్టింది. కాళ్లు, నడుముకు దెబ్బలు తగలడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె స్వగ్రామం మానవపాడు మండలం ఏ - బూడిదపాడు గ్రామం కాగా సరకుల కోసం శాంతినగర్‌కు వచ్చినట్లు బంధువులు తెలిపారు.

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

శాంతినగర్, న్యూస్‌టుడే : శాంతినగర్‌లోని పాతపెట్రోల్‌పంపు వద్ద సోమవారం రాత్రి పరశురాముడుపై స్వాములు, శ్రీను, గిడ్డయ్య దాడిచేసి గాయపరిచారు. బాధితుని ఫిర్యాదుపైన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న డీఆర్వో

బీచుపల్లి (ఇటిక్యాల), న్యూస్‌టుడే : బీచుపల్లి ఆంజనేయస్వామిని వనపర్తి డీఆర్వో చంద్రయ్య మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి కుంకుమార్చన, గోత్ర నామాలతో అర్చనలు చేయించారు. ఆలయ అర్చకులు మారుతీచార్యులు ఈవో రామన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

హరితహారం మొక్కలకు బిందుసేద్య పరికరాలు వితరణ



మొక్కకు పైపుతో నీళ్లు పడుతున్న మాహబూబ్ పాషా

సింధనూరు (అయిజ), న్యూస్‌టుడే : మండల పరిధిలోని సింధనూరు ఉన్నత పాఠశాలలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు గ్రామానికి చెందిన నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు మహబూబ్ పాషా బిందుసేద్య పరికరాలను విరాళంగా అందజేశారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు బిందుసేద్య పరికరాలను ఏర్పాటు చేశారు. మొక్కలన్నింటికీ పరికరాల ద్వారా నీరందే ఏర్పాటుతో సుమారు 500 మొక్కలకు నీటి సమస్య తీరనుంది. రూ. 20వేల విలువచేసే పరికరాలను ఆయన అందించారని హెచ్.ఎం నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివగీతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు జైతున్‌బీ, విశ్రాంత ఉపాధ్యాయుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పనులు ప్రారంభించాలని మంత్రికి వినతి

అయిజ, న్యూస్‌టుడే : తుమ్మిళ్ల ఎత్తిపోతల పనులు త్వరగా ప్రారంభించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అయిజ మండల యాదవసంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం అలంపూర్‌కు వచ్చిన మంత్రిని కలిసి విన్నవించారు. ప్రస్తుతం ఆర్డీఎస్‌కు సాగునీరు లేక పంటలు ఎండుతున్నాయని మంత్రికి వివరించారు. యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అయ్యేలా చొరవ చూపాలన్నారు. యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయరాయ వెంకటేశ్, బడేసాహెబ్, ఈశ్వర్, శీను పాల్గొన్నారు.



తలసానికి విన్నవిస్తున్న నాయకులు

అలంపూర్‌లో బస..

అలంపూం : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం రాత్రి 9.30 గంటలకు అలంపూర్ తెలంగాణ వసతి గృహం చేరుకున్నారు. ఆలయాల దర్శనానికి ఈవో గురురాజ ఏర్పాట్లు చేసినా మంత్రి ఆలస్యంగా రావడంతో ఆలయాల దర్శనం చేసుకోలేకపోయారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం 8 గంటలకు గద్వాలకు బయలు దేరి వెళ్లారు.

తెరాసలో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మందా జగన్నాథం

పుల్లూరు (ఉండవల్లి), న్యూస్‌టుడే : రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని తెరాస అలంపూర్ నియోజకవర్గ బాధ్యులు మందాశ్రీనాథ్, మాజీ ఎంపీ మందా జగన్నాథం అన్నారు. ఇటిక్యాల మండలం కొండేరులోని మాజీ ఎంపీ నివాసంలో పుల్లూరు గ్రామానికి వివిధ పార్టీల కార్యకర్తలు మంగళవారం తెరాసలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మందా శ్రీనాథ్, మందా జగన్నాథం కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పూర్తైతే అలంపూర్ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పల్లెల్లో వెలుగులు నిండుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస ఉండవల్లి మండల ప్రధాన కార్యదర్శి ఏకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

ఉండవల్లి : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మొదటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ఆదర్శ విద్యార్థుల సంఘం సభ్యులు వెంకట్‌గౌడ్, చంద్రశేఖర్‌నాయుడు, శ్యాంబాబు, శ్రీనివాసులు తెలిపారు. 2016-17 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయా పాఠశాలలకు బృందాలుగా వెళ్లి నగదు పురస్కారాలు అందజేశారు. మండల పరిధిలోని ఉండవల్లి, తక్కశిల, బైరాపురం, పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నగదు, జ్ఞాపిక పురస్కారాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, అంజి, రజాక్, హనీఫ్, అల్లిబాషా పాల్గొన్నారు.

అలంపూర్ : లింగనవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో మండల టాపర్‌గా వచ్చిన రేష్మకు ఇదే గ్రామానికి చెందిన చింత నాగభూషణ్ రెడ్డి రూ. 5,000 ఉండవల్లి ఆదర్శ సంఘం యువకులు రూ. 1,516, విశ్రాంత హెచ్ఎం వెంకటస్వామి రూ. 1,500 నగదును అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన అస్మా, మూడో స్థానంలో నిలిచిన షేక్షావలీకి నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేశారు.

దాతల చేయూత..

కొండేరు (ఇటిక్యాల) : స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా మంగళవారం పలువురు దాతలు ప్రభుత్వ పాఠశాలలకు విరాళాలు అందించారు. కొండేరు గ్రామానికి చెందిన రవికుమార్ తన తల్లి చేతుల మీదుగా రూ. 10 వేలు విరాళాన్ని పాఠశాలకు అందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బజారన్న పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లక్ష్మీదేవి, సాయికుమార్‌కు వెండి పతకాలను అందజేశారు. ధర్మవరం ఉన్నత పాఠశాలకు మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్‌గౌడు రూ. 5 వేల విలువ చేసే ప్లేట్లను, షాబాద్ ప్రాథమికోన్నత పాఠశాలకు సర్పంచి వెంకటేశ్వరమ్మ రాత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సువార్తమ్మ, బౌద్ధారెడ్డి, సర్పంచి రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ స్టాఫ్‌నర్స్‌గా ఎంపిక



మంత్రి, కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న విజయకుమారి

అయిజ, న్యూస్‌టుడే : అయిజ పీహెచ్‌సీలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న విజయకుమారి ఉత్తమ స్టాఫ్‌నర్స్‌గా ఎంపికయ్యారు. విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ పనితీరులో ప్రతిభ కనబరచడంతో ఆమెను ఎంపిక చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కలెక్టర్ రజత్‌కుమార్ సైనీల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆమె అందుకున్నారు.

పులికల్‌లో స్వచ్ఛభారత్

పులికల్ (అయిజ), న్యూస్‌టుడే : మండలంలోని పులికల్ గ్రామంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండు పరిసర ప్రాంతాల్లోని కాలనీలలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచి మహేశ్వరి స్వయంగా చెత్త తొలగిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలనీలో శుభ్రం చేసిన చెత్తను గంపతో చెత్తబండిలోకి వేశారు. గ్రామస్థులు అన్నికాలనీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని ఆమె కోరారు. పంచాయతీకి మంజూరైన చెత్త బండ్లను సిబ్బందికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగీత, రమేశ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చిన్న హనుమంతు, తెరాస నాయకులు గోవర్ధన్, పాగుంట తదితరులు పాల్గొన్నారు.



చెత్తబండిలోకి గంపతో మట్టివేస్తున్న సర్పంచి మహేశ్వరి

అలంపూర్

శతజయంతి ఉత్సవాల నిర్వహణపై 18న సమావేశం

అలంపూర్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను స్థాపించి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా శత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచి జయ రాములు, వందేమాతరం జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, దేవదాసు, డా. రాజన్న తెలి పారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 18వ తేదీన పాఠశాల ఆవరణలో నిర్వహించే సమావేశానికి పాఠశాల పూర్వ విద్యార్థులు, పట్టణప్రముఖులు అన్ని పార్టీల నాయకులు పాల్గొనాలని కోరారు.



అలంపూర్ : స్వాతంత్ర్య వేడుకల్లో విదేశీ వనిత మైకా



అలంపూర్ : జెండాకు వందనం చేస్తున్న అధికారులు



అలంపూర్ : చిన్నారుల ప్రదర్శన



అలంపూర్ : చిన్నారిని అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

గుండెల నిండా.. మువ్వన్నెల జెండా

అలరించిన ప్రభాత ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

రాజోలి, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామాల్లో అంబరాన్ని తాకాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలు, కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెప లాడింది. ఆయా గ్రామాల్లో విద్యార్థులు ఉదయాన్నే దేశనాయ కుల నినాదాలతో ప్రభాత ర్యాలీ నిర్వహించారు. జెండాలను చేతపట్టి భరతమాతాకు జై అంటూ నినాదాలు చేశారు. అనం తరం పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. మండలకేం ద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వరలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ఉశేన్, పోలీస్ ఠాణాలో ఎస్సై మధుసూధన్‌రెడ్డి జెండాను ఆవి ష్కరించారు. ప్రభాత ర్యాలీలో ఉన్నత పాఠశాల, శ్రీసత్యం పాఠశాల, శ్రీ సుమేధ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. దేశనాయకులు వేషధా రణలతో దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆర్డై ప్రశాం త్‌గౌడ్, ఎంపిటీసీలు గంగిరెడ్డి, బసన్న, మాదన్న, ప్రజాప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు.

● మాన్‌దొడ్డిలో సర్పంచి నర్సింహులుగౌడ్, ఉన్నత పాఠ శాల వద్ద జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల దేశనాయకుల చిత్ర పటాలతో ర్యాలీలు నిర్వహించారు. పదోతరగతిలో పాఠ శాల టాపర్లుగా నిలిచిన హర్షవర్ధన్‌రెడ్డి, పర్వీనాభేగం, వినీత, యామిని, మధులకు గ్రామానికి చెందిన కుర్వసోమన్న రూ. 2 వేలు, సర్పంచి రూ.1500, మహారాజా ట్రస్టు, యంగ్‌ఇం డియా, వివేకానంద యువజన సంఘాల సభ్యులు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

● ముండ్లదిన్నె ప్రాథమికోన్నత పాఠశాలలో ఆటల పోటీల విజేతలకు హెచ్‌ఎం భాస్కర్ ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు.

వేడుకల్లో విదేశీ మహిళ

లింగనవాయి(అలంపూర్) : లింగనవాయి ప్రాథమిక పాఠ శాలలో విద్యార్థులకు ఆంగ్లం నేర్పిస్తున్న విదేశీయురాలు మైకా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన ఆమె జెండా వేడుకల్లో శ్రద్ధగా పాల్గొన్నారు.

ఉండవల్లి : మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, పోలిస్‌స్టేషన్, అలంపూర్‌చౌరస్తాలోని మార్కె ట్‌యార్డులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మదన్ మోహన్, అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డు ఆవర ణలో వైస్ ఛైర్మర్ రవికుమార్‌తో పాటు డైరెక్టర్లు ఆయా గ్రామాల సర్పంచులు జెండావిష్కరించారు.

మాంటిస్సోరీలో..

అలంపూర్ : అలంపూర్ మాంటిస్సోరీ పాఠశాలలో మంగ ళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల హెచ్‌ఎం పి.నాగలక్ష్మి జెండావిష్కరణ చేశారు. వివిధ రాష్ట్ర వేషభాషలు ప్రతిబింబిస్తూ చేసిన నృత్యరూపకం, దేశ భక్తిగీతాలు అలరించింది.

అలంపూర్ పట్టణం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్ట ణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల దేశభక్తి గేయాలు, నృత్యాలు అలరించాయి. ఊట్కూర్‌లో సర్పంచి లక్ష్మికాంతరెడ్డి పేద వృద్ధ మహిళలకు చీరలు విరాళంగా అందజేశారు.

ఎర్రవల్లిచౌరస్తా (ఇటిక్యాల) : ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న నిరుపేద విద్యార్థులకు జాతీయ రహదారి సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం పదో పటాలంలోని సాయి చైతన్య పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పటాలం కమాండెంట్ వేణుగోపాల్‌తో పాటు జాతీయ రహదారి మేనేజర్లు అశోక్‌కు మార్, బాలగణేష్ హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులను 15 మందిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ బీ.వీ.రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇటిక్యాల : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు పోలీసు స్టేషన్లు, రైల్వే స్టేషన్, ప్రభుత్వ కార్యాలయా లలో 71 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకొ న్నారు. ఠాణాలో ఎస్‌ఐ జగదీష్, కోదండాపురం వలయాధి కారి కార్యాలయంలో సీఐ సురేష్ జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో జడ్పీటీసీ ఖగునాథ్‌రెడ్డి, ఎంపీడీవో రాంమహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగా, ఈవోపీఆర్డి వెంక ట్‌రెడ్డి, వ్యవసాయ అధికారి అయూబ్ పాల్గొన్నారు.

● ఎర్రవల్లిచౌరస్తాలోని పదో పటాలంలో కమాండెంట్ వేణుగోపాల్ జెండాను ఆవిష్కరించారు.

● కొండేరులో నాగర్‌కర్నూలు మాజీ పార్లమెంటు సభ్యులు మందా జగన్నాథం స్వగృహం వద్ద తెరాస కార్యక ర్తలతో కలిసి మాజీ ఎంపీ జెండాను ఆవిష్కరించారు. నాయ కులు మందా శ్రీనాథ్, మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

● ఎర్రవల్లిచౌరస్తాలోని సరస్వతీ పాఠశాల విద్యార్థులు జాతీయ పతాకాలతో పాటు, మొక్కలను చేతపట్టి ర్యాలీ నిర్వ హించి ఆకట్టుకున్నారు.

శాంతినగర్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండ లంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు కార్యా లయాల వద్ద జాతీయజెండా ఎగరవేశారు. చిన్నారు నృత్యాలు అలరించాయి. ఎంపీడీవో నర్సింహులు, తహశీల్దార్ చంద్రమౌళి, ఈవోపీఆర్‌డీ సురేష్‌కుమార్, ఏవో రాధ, ఏఈ కబీర్‌దాస్, రవికుమార్ పాల్గొన్నారు.

● ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని రహ దారి నిబంధనలపై విద్యార్థులకు ఎస్‌ఐ మహేందర్ అవ గాహన కల్పించారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రవీంద్ర పాఠశాలలో జెండావిష్కరించి మాట్లాడారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు విరాళం అందజేశారు.

అయిజ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయిజలో నగరపంచాయతీ, మండల పరిషత్తు, తహశీల్, పీఏసీ ఎస్, పీహెచ్‌సీ, మార్కెట్‌యార్డు, వ్యవసాయ కార్యా లయం, ఠాణా, రైతు సంఘం, ఎస్సీకాలనీలో అధికా రులు జెండాను ఎగురవేశారు. తహశీల్ కార్యాలయం దగ్గర పోలీసులు కవాతు నిర్వహించి తుపాకులతో జెండాకు వందనాలు చేశారు. నగరపంచాయతీ ఛైర్‌ప ర్సన్ రాజేశ్వరి, ఎంపీపీ సుందర్‌రాజు, జడ్పీటీసీ చంద్రా వతి, తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీవో నాగేంద్ర, ఎస్సై బి.వి.రమణ ఆయా కార్యాలయాల దగ్గర జెండాను ఎగ రేశారు. అయిజ పాతబస్టాండులో విశ్వభారతి పాఠశాల విద్యార్థులు బోనాలతో ర్యాలీ నిర్వహించి బతుకమ్మ ఆడారు. ఎస్సీకాలనీలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహం దగ్గర జగ్జీవన్‌రాం యూత్ నాయకులు జెండాను ఎగ రేశారు. సంతబజారు ఉర్దూ పాఠశాలలో జెండా ఆవి ష్కరణ ఘనంగా నిర్వహించారు. జాగృతి కార్యాలయం దగ్గర మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఉమాదేవి జెండాను ఆవిష్కరించారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంలో మంగళవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కోర్టు ఆవరణలో జడ్జి రాధిక, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బాలకృష్ణారెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ హృదయరాజు, ఎస్సీ వాడ పాఠశాలలో ఎంఈవో అశోక్‌కుమార్, వ్యవసాయ కార్యాల యంలో ఏడీ ఖాద్రి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి జయరాములు జెండావిష్కరణ చేశారు. స్వామి వివేకనంద యూత్ సభ్యులు వివేకనంద విగ్రహం ముందు, సుభాష్ చంద్రబోసు విగ్రహం వద్ద జెండావిష్కరణ చేశారు.



అయిజ : జెండాకు వందనం చేస్తున్న ఛైర్‌పర్సన్, ఎంపీపీ, జడ్పీటీసీ, తహశీల్దార్, ఎంపీడీవోలు



అయిజ : బతుకమ్మ ఆడుతున్న విశ్వభారతి పాఠశాల విద్యార్థులు



రవీంద్ర హైస్కూల్‌కు విరాళం ఇస్తున్న పూర్వవిద్యార్థులు



మాన్‌దొడ్డిలో విద్యార్థుల ప్రభాత ర్యాలీ



ఇటిక్యాల : పంచాయతీ కార్యాలయంలో..



ఉండవల్లి : మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థినుల జెండా వందనం

ఉద్యమంగా చేపట్టాలి

అయిజ, న్యూస్‌టుడే : 17 నుంచి ప్రారం భమయ్యే రూబెల్లా టీకా కార్యక్రమానికి మండలంలో 23వేల పిల్లలను లక్ష్యంగా నిర్ణ యించినట్లు వైద్యుడు మాలకొండయ్య పేర్కొన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అన్ని విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. టీకా వేసే కార్యక్రమాన్ని ఉద్య మంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సూచించారు.

జాతీయ జెండాకు అవమానం

రాజోలి : స్వాతంత్ర్య దినోత్సవం రోజున రోజంతా రెపరెపలాడాల్సిన మువ్వన్నెల జెండా.. సగం రోజు గడ వక ముందే నేలకొరిగింది. రాజోలి ఉన్నత పాఠశాలలో ఉదయం ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌రావు, గ్రామ పెద్దలు, విద్యార్థుల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు సంబరంగా జరుపుకొని జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. మధ్యాహ్నం రెండు గంటల సమ యంలో జెండా నేలపై పడిపోయినా ఎవరూ పట్టించు కోలేదు. కొందరు యువకులు గమనించి జెండాను తీసి పాఠశాల కిటికీలో ఉంచారు.

పుర శివారు.. తాగునీటికి తకరారు

- శుద్ధనీటి పథకానికి అన్నీ అరిష్టాలే
- బూస్టరు, లీకేజీలతో కొలిక్కిరాని పనులు
- అయిదేళ్లుగా ఇవే తిప్పలు



శివారు ప్రారంతాలకు నీటినందించే పీర్లగుట్ట ట్యాంకు

న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

జిల్లా కేంద్రంగా ఉన్న వనపర్తి పురపాలక సంఘం శివారు ప్రాంతాల ప్రజలకు రామన్‌పాడు శుద్ధినీరు అందించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. ప్రారంభం నుంచీ పైపు లైనింగు పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. దాదాపు పనులన్నీ చివరి దశకు చేరినా బూస్టర్ల మొరాయింపుతో కొంత కాలం నీటిసరఫరాలో జాప్యం జరిగింది. తీరా మోటార్ల బిగింపు, గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు ఉపయోగపడే బూస్టర్లను సరిచేసేసరికి నీటి లీకేజీల సమస్య వచ్చిపడింది. ఇలా ఏళ్ల తరబడి ఇందుకు ఉద్దేశించిన పథకం పూర్తి కాకపోవడంతో శివారు ప్రాంతాల ప్రజలకు శుద్ధజలం అందడంలో తీవ్రజాప్యం అవుతోంది. పూర్తిగా గ్రావిటీ ద్వారా నీటినందించే ఈ పథకాన్ని 2012లో చేపట్టారు. పురపాలక శాఖ నుంచి శివారు ప్రాంతాలకు ప్రత్యేక నీటి వసతి పేరిట రూ.2.16 కోట్లు మంజూరయ్యాయి. అయిదేళ్లుగా ఈ పథకం పనులు కొనసాగుతున్నా ఎంతకూ పూర్తి కావడం లేదు. ఇటీవల పనులు పూర్తయినా నీటిని అనుసంధానం చేయడంలో జాప్యం జరుగుతోంది. ఫలితంగా పురపాలక సంఘంలోని పలు శివారు పకాలనీలు, ప్రాంతాలకు రామన్‌పాడు శుద్ధజలం అందడం లేదు.

అధిగమించని బాలారిష్టాలు..

పురపాలక సంఘంలోని పలు శివారు ప్రాంతాలకు రామన్‌పాడు శుద్ధ జలం అందించాలని తీసుకున్న చర్యలు వేగవంతం కావడం లేదు. పథకం అమల్లో ఎదురయ్యే బాలారిష్టాలను అధిగమించడంలో అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. పురపాలక సంఘంలోని పీర్లగుట్ట వద్దనున్న ప్రధాన రామన్‌పాడు తాగునీటి పథకం జలభాండాగారం నుంచి శివారు ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా తాగునీటిని అందించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడ జలభాండాగారానికి చెందిన పైపులైనింగ్‌కు శివారు ప్రాంతాలకు నీటినందించే పైపులైనింగ్‌కు అనుసంధానమూ పూర్తయింది. అయిదేళ్లుగా జరుగుతున్న ఈ పథకం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నా వేగవంతానికి చర్యలు తీసుకోవడం లేదు. శివారు ప్రాంతాలకు తాగునీరందించే ఈ పథకం 2012లో చేపట్టగా అప్పట్లోనే మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే జి.చిన్నారెడ్డి వేర్వేరుగా శంకుస్థాపనలు చేశారు. మొదట్లో చేపట్టిన పైపులైనింగ్ ఏర్పాటు తదితర పనుల్లో నాలుగేళ్లపాటు జాప్యం అనంతరం పైపులైనింగ్ పూర్తికాగా.. బూస్టర్ల ఏర్పాటు, వాటి ద్వారా నీరు సమన్వయపర్చడం వంటివాటిలోనూ కొంతకాలం కాలయాపన జరిగింది. ప్రస్తుతం లీకేజీల సమస్య పట్టి పీడిస్తోంది. అయిదేళ్లుగా ఈ పథకం కింద 90 శాతం మేర మాత్రమే పనులు జరిగాయి. మరో 10 శాతం పనులు మిగిలి ఉన్నాయి.



శివారు ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా తాగునీటి నందించేందుకు ఏర్పాటు చేసిన బూస్టరు



వనపర్తిలోని పీర్లగుట్ట వద్ద గల నీటిట్యాంకు నుంచి నీరందించేందుకు ఏర్పాటు చేసిన గేట్‌వాల్వు

లక్ష్యం నెరవేరితే ఈ ప్రాంతాలకు ప్రయోజనం..

శివారు ప్రాంతాలకు తాగునీటిని అందించాలని తీసుకున్న లక్ష్యం నెరవేరితే పలు ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రస్తుతం బోరు నీటినే తాగుతున్న ప్రజలకు రామన్‌పాడు శుద్ధినీటి వసతి కలుగుతుంది. పురపాలక సంఘంలోని 9, 17వ వార్డులకు చెందిన మెట్టుపల్లి, మెట్టుపల్లితండా, రంగంగడ్డ, మేగ్యాతండా, నందిమల్లగడ్డ, గోకంగడ్డ తదితర శివారు ప్రాంతాలకు శుద్ధినీరందనుంది. ఆయా ప్రాంతాలకు చెందిన సుమారు 5వేల మంది ప్రజలకు శుద్ధినీరందే అవకాశం ఏర్పడుతుంది.

శుద్ధ నీరు అందించాలి..



శివారు ప్రాంతాలకు రామన్‌పాడు తాగునీరందితే ఇబ్బందులు తీరతాయి. పనులన్నీ చివరి దశకు చేరుకున్నాయి. మిగిలిన పనులను వేగవంతం చేసి పురపాలక సంఘానికి అప్పగిస్తే ప్రజలకు శుద్ధినీటినందించడం సులభమవుతుంది.

- రమేష్‌నాయక్, 17వ వార్డు కౌన్సిలరు

చర్యలు తీసుకుంటాం..

శివారు ప్రాంతాల ప్రజలకు శుద్ధినీరిందించే రామన్‌పాడు పథకం పనులన్నీ వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాం. పనులన్నీ చివరి అంకానికి చేరుకున్నాయి. నీటి సరఫరా ఒక్కటే మిగిలింది. దీనిపై సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచుతాం. పథకం అమలైతే నీటి కష్టాలు తీరుతాయి.

- వీరబుచ్చయ్య, కమిషనరు

రామన్నకు కోపమొచ్చింది..

డీకే అరుణ రాకపై చిందులు తొక్కిన సోదరుడు



ఇంటి బయట ఉన్న వారిని వెళ్లిపోవాల్సిందిగా ఆదేశిస్తున్న రామన్న

'రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు ఉండరు' అంటారు. ఈ మాట ఏమోగానీ అవే రాజకీయాలు రక్త సంబంధీకులను సైతం బద్ధ శత్రువులుగా మార్చి రచ్చకీడుస్తాయన్నది నిజం. 'నాకు గిట్టనివారు మా ఇంటికెందుకు వచ్చార'ంటూ ధన్వాడలో మంగళవారం మక్తల్ శాసనసభ్యుడు చిట్టెం రాంమోహన్‌రెడ్డి జనం ముందే చిందులు తొక్కారు. అందరూ చూస్తుండగానే ఇష్టానుసారం ఇంటి, బయటివారిపై నోరు పారేసుకున్నారు. ధన్వాడలో మంగళవారం చిట్టెం నర్సిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డిల 12వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఇందులో నర్సిరెడ్డి తనయుడైన చిట్టెం రాంమోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు, తమ్ముడి కుటుంబసభ్యులు ముందుగా పాల్గొని నివాళులు అర్పించారు. వీరి బంధువైన నారాయణపేట తెరాస నేత శివకుమార్‌రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి నివాళులు పూర్తి అయిన తర్వాత పక్కకు జరుగుతున్న సమయంలోనే నర్సిరెడ్డి కుమార్తె, గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ వచ్చారు. మొన్నటిదాకా కాంగ్రెస్ పార్టీలో అక్క చాటు తమ్ముడిగా ఉన్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఇటీవల తెరాసలోకి మారిన విషయం తెలిసిందే. డీకే అరుణ నేరుగా ఘాట్ వద్దకు వెళ్లి రెండు సమాధుల వద్ద పూలతో అంజలి ఘటించారు. ఘాట్ ముందు భాగాన వీరి కార్లు ఆగడంపై రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహోదగ్రుడయ్యారు. ఆ కార్ల అద్దాలను ధ్వంసం చేయాల్సిందిగా అనుచరులను పురమాయించారు. అంతటితో ఊరుకోకుండా 'మా నాన్న ఘాట్ వద్దకు నాకు పడనివారు ఎందుకు వచ్చార'ంటూ బహిరంగంగా దూషించడం మొదలుపెట్టారు. ఇవేవీ పట్టించుకోని డీకే అరుణ ఘాట్ నుంచి తండ్రి నర్సిరెడ్డి ఇంటికి వెళ్లారు. కాసేపటి తర్వాత అనుచరులు వారిస్తున్నా వినకుండా డీకే అరుణ ఉన్న ఇంటి ముందుకు వెళ్లి 'నాకు పడనివారు, కాంగ్రెస్‌వాళ్లు నా ఇంట్లో నుంచి తక్షణమే వెళ్లిపోవాలి' అని పూనకం వచ్చినట్టు రామ్మోహన్‌రెడ్డి కోపంతో ఊగిపోయారు. ఏకవచనంతో నోటికొచ్చినట్లు తూలనాడారు. ఈ సమయంలో డీకే అరుణ లోపల కట్టపై అనుచరులతో కలిసి కూర్చొని మాట్లాడుతున్నారు. చిట్టెం అరుపులకు డీసీఎంఎస్ అధ్యక్షుడు నిజాంపాషా, పేట మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డితోపాటు మరికొందరు కాంగ్రెస్ నాయకులు బయటకు వచ్చారు. డీకే అరుణ మాత్రం సంయమనంతో అలాగే కూర్చున్నారు. ఇంతలో రామ్మోహన్‌రెడ్డి సతీమణి సుచరిత అక్కడకు వచ్చి అరుణ పక్కన కూర్చొని మాట్లాడటం కనిపించింది. ఈ సమయంలో దివంగత చిట్టెం వెంకటేశ్వరరెడ్డి కుటుంబికులు కూడా లోపలే ఉన్నారు. అర గంటపాటు నోటికి పని చెప్పిన రామ్మోహన్‌రెడ్డి ఆ తర్వాత బయట గుమికూడినవారిని వెళ్లిపోవాల్సిందిగా ఆదేశించారు. తన అనుమతి లేనిదే ఎవరినీ ఇంట్లోకి అనుమతించవద్దంటూ ధన్వాడ ఎస్.ఐ. జానకిరాంరెడ్డికి గట్టిగా చెప్పారు. ఇంటికి కొంతదూరంలో ఉన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'నాకు భయపడి గద్వాల నుంచి ప్రైవేటు మనుషులను తీసుకొచ్చారు' అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో డీకే అరుణ వెంట తెచుకున్న క్యారియరును వ్యక్తిగత సిబ్బంది ద్వారా తెప్పించుకొని లోపల ఇంట్లోనే భోజనం ముగించారు. ఆ తర్వాత కాసేపు ఉండి ఆమె వెనుదిరిగిపోయారు.

- న్యూస్‌టుడే, ధన్వాడ

పేరుకే పేదల సంక్షేమం / ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే జి.చిన్నారెడ్డి

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు పేరుకే సంక్షేమం మాదిరిగా తయారయ్యాయని ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే జి.చిన్నారెడ్డి అన్నారు. వనపర్తిలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.నిరంజన్‌రెడ్డి సమర్పించిన ప్రగతి నివేదిక అనంతరం చిన్నారెడ్డి విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పేదలకు ఎంతో గొప్ప చేస్తున్నామని ప్రగతి నివేదికల్లో పేర్కొన్నా అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలున్నాయన్నారు. మూడేళ్లగా బీసీ, ఎస్సీ, మైనార్టీలకు వ్యక్తిగత రుణాలే అందడం లేదన్నారు. ఏటా రుణాల ఎంపిక ప్రక్రియలో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు జరిగేదని, ఇందులో ఎంపీడీవో పాత్ర ఎంతో ఉండేదన్నారు. ఇలాంటి కమిటీ ప్రస్తుత ప్రభుత్వంలో కనుమరుగై నిబంధనలకు నీళ్లొదులుతున్నారన్నారు. పరిశ్రమలకు అవసరమయ్యే భూమి, విద్యుత్తు, నీరు, బ్యాంకు రణాలు తదితరాల మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్‌లో 8 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాములున్నా ప్రభుత్వపరంగా సమకూరే రైతుబంధు పథకం వర్తింపజేయడంలేదని, తద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలోనూ ఉచిత విద్యుత్తు ఉందని, ప్రస్తుతం సర్‌ఛార్జీల పేరిట వినియోగదారులు మోయలేని విధంగా బిల్లులు వేసి తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళా పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు వర్తించేవని, ప్రస్తుతం ఇలాంటి వసతులు లేవన్నారు. మూణ్నెల్లుగా జాతీయ ఉపాధిహామీ పథకం కింద కూలీలకు కూలీ డబ్బు చెల్లించడం లేదన్నారు. కేంద్రం వర్తింపజేస్తున్న పంటనష్ట పరిహారం సక్రమంగా అందడం లేదన్నారు. 2015లో కేంద్రం రైతులకు పంటనష్టం ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపకపోవడం దారుణమన్నారు.

జూరాలకు తగ్గుతున్న వరద

దరూర్, న్యూస్‌టుడే : జూరాల జలాశయానికి వస్తున్న వరద నీటి ప్రవాహం రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. జూరాల అధికారుల సమాచారం మేరకు.. జలాశయంలోకి 2,412 క్యూసెక్కుల వరద నీరే వస్తోంది. జలాశయం నుంచి ఎత్తిపోతలు, కుడి, ఎడమ కాల్వలకు 4,721 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నీటి నిల్వ 6.49 టీఎంసీలకు తగ్గింది. ఆల్మట్టి జలాశయంలోకి వరద శనివారం ఉదయం నుంచి కొంత పెరిగింది. 5,403 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి 5,403 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నారాయణ్‌పూర్ జలాశయంలోకి కూడా నీటి రాక కొంత పెరిగింది. జలాశయంలోకి 4,718 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి పంట కాల్వలకు మాత్రం నీటిని వదులుతున్నారు.

దళితుల డిమాండ్లను నెరవేర్చాలి : భాజపా

పర్వతాపురం(ఖిల్లాగణపురం), న్యూస్‌టుడే : దళితుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని భాజపా దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు రజని సూచించారు. మంగళవారం మండలంలోని పర్వతాపురంలో దళిత జ్యోతి కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డితోపాటు ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. అనేక మందికి అర్హత ఉన్నా పింఛన్లు రావడం లేదని, మరికొందరికి సొంతిళ్లు లేకపోవడంతో పూరిగుడిసెల్లోనే బతుకుతున్నట్లు గుర్తించామన్నారు. మామిడిమాడ శివారులో ఏర్పాటుచేసే నేరేడు చెరువు రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న వారికి పరిహారం అందించలేదన్నారు. అనేకమంది పేద దళితులను గుర్తించి సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కదిరె మహేశ్, యాదమ్మ కుటుంబసభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్, దళితమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి బుడ్డన్న, మండల ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, నవీన్‌రెడ్డి, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు చిన్నారెడ్డి, ఓంప్రకాశ్, మణివర్ధన్, ఆంజనేయులు పాల్గొన్నారు.



దళితుల సమస్యలను ఆరా తీస్తున్న భాజపా నాయకులు

హిందూధర్మ పరిరక్షణకు పాటుపడాలి

పెద్దజట్రం(ఊట్కూరు), న్యూస్‌టుడే : భారతీయ సంస్కృతి ఉన్నతమైందని, హిందూధర్మ పరిరక్షణకు పాటుపడాలని ఆర్‌ఎస్‌ఎస్ ధర్మజాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రాత్రి మండలంలోని పెద్దజట్రం గ్రామంలో హిందూవాహిని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా భాగవతంలో శ్రీకృష్ణ భగవానుడి సన్నివేశాలను , భారతదేశ ఔనత్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో హిందూ వాహిని కమిటీ మండల కన్వీనర్ చంద్రశేఖర్, కమిటీ సభ్యులు గంగాధర్‌రెడ్డి, నర్సింహా, రఘునాథ్ గుప్త, రఘు, నర్సింహారెడ్డి, వెంకటేశ్, చెన్నారెడ్డి, గౌరీ, వెంకట్రాములు, నాగరాజు, తిమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఒప్పంద కార్మికుల క్రమబద్ధీకరణ

మహబూబ్‌నగర్ గ్రామీణం : ఆర్టీసీలో ఒప్పంద విధానంలో పని చేస్తున్న 13 మంది కార్మికులను మంగళవారం క్రమబద్ధీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ఎం వినోద్‌కుమార్ ఈ సందర్భంగా 12 మంది ఒప్పంద కండక్టర్లకు, ఒక డ్రైవర్‌కు తన ఛాంబర్‌లో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేశారు. టీఎంయూ రాష్ట్ర కమిటీ ఆర్టీసీ ఎండీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా 13 మంది ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయడం జరిగిందని టీఎంయూ జిల్లా కార్యదర్శి డీఎస్‌చారి 'న్యూస్‌టుడే'తో చెప్పారు. ఇదిలా ఉంటే కారుణ్య నియామకాల కింద ఎంపిక చేసిన మరో 15 మంది కండక్టర్లను సైతం దేహదారుఢ్య పరీక్షల కోసం రాజధానికి పంపించారు.

సాహితీ వారసత్వాన్ని కొనసాగిద్దాం

వేడుకగా ఎదిర చెన్నకేశవులు పురస్కారాల ప్రదానోత్సవం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జిల్లాలో అపూర్వ సాహితీ సంపద ఉన్నదని, ఎంతోమంది కవులు ఈ రంగంలో కృషి చేసి జిల్లాకు ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు సంపాదించిపెట్టారని ప్రముఖ కవి డా.మసన చెన్నప్ప అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ మెట్టుగడ్డలోని కాళోజీ హాలులో తెలంగాణ తొలితరం రచయిత ఎదిర చెన్నకేశవులు శతజయంతి ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మసన చెన్నప్ప మాట్లాడారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా నడిచిన గోల్కొండ పత్రికలో ఎన్నో సంపాదకీయ వ్యాసాలను చెన్నకేశవులు రాశారని గుర్తు చేశారు. నవల, కథానిక, కథ, కవిత్వం లాంటి భిన్నమైన సాహిత్య ప్రక్రియల్లో తనదైన ముద్ర వేశారని చెన్నకేశవులు ప్రతిభను కొనియాడారు. న్యాయవాది వి.మనోహర్‌రెడ్డి, జలజం సత్యనారాయణ మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ఇలాంటి కవి ప్రముఖులను



ఎదిర చెన్నకేశవులు పురస్కారాల ప్రదానోత్సవంలో ప్రముఖులు

స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సాహిత్య రంగానికి కృషి చేసిన కమలేకర్ డాగోజిరావు, పాత్రికేయరంగం నుంచి బైంస దేవదాసు, చేనేత రంగం నుంచి తడక యాదగిరిలకు ఎదిర చెన్నకేశవులు పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు ప్రభాకర్‌రావు, డా.భీంపల్లి శ్రీకాంత్, చెన్నకేశవులు మనుమడు మేక రవీంద్ర, గుముడాల చక్రవర్తి గౌడ్, కమలేకర్ శ్యాంప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్యాలయంలో జెండా పండుగ



భాజపా కార్యాలయంలో జెండావిష్కరణలో పార్టీ నేతలు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : భాజపా జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్రకోశాధికారి శాంతికుమార్ హాజరవ్వగా జిల్లాఅధ్యక్షురాలు పద్మజారెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు. శాంతికుమార్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమకారుల త్యాగాన్ని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్రమోదీ స్వాతంత్ర్యం ఫలాలను దేశంలోని ప్రతిఒక్కరికి అందించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛమైన పాలనకు చిరునామా ప్రధాని నరేంద్రమోదీ పాలన అని కితాబిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పడాకుల సత్యం, కృష్ణవర్ధన్‌రెడ్డి, అంజయ్య, పి.రాంచంద్రయ్య, పి.నర్సింహులు, రామేశ్వరి, పాండురంగారెడ్డి, నయీం తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ గ్రామీణం : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. డీసీసీ అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ వీరారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు రంగారావు, ముత్యాల ప్రకాశ్, నాయకులు రవికిషన్ రెడ్డి, విఠల్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, గంజి ఆంజనేయులు, ఖాజా పాషా శ్రీనివాసచారి, చంద్రకుమార్‌గౌడ్,భాస్కర్‌రావు, మోహన్ గౌడ్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేస్తున్న రామకృష్ణ

సీపీఐ ఆధ్వర్యంలో..

పాలమూరు : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71ఏళ్లు అయినా నేటికీ సామాన్యుడికి స్వాతంత్ర్య ఫలాలు అందని ద్రాక్షేనని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాళ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలకిషన్, సురేష్, రాంమోహన్, చాంద్‌పాష, విల్సన్, గంటల శ్రీను, మధుగౌడ్, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనంలో పాల్గొన్న తెదేపా నేతలు

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ : తెదేపా

మహబూబ్‌నగర్ పట్టణం : స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కేలా ప్రభుత్వాలు కృషి చేయాలని తెదేపా జిల్లా కన్వీనర్ బక్కని నర్సింహులు అన్నారు. మంగళవారం తెదేపా జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేశారు. వెంకటేశ్, జయశ్రీ, నాగేశ్వర్ రెడ్డి, సమద్ ఖాన్, మాల్యాద్రి రెడ్డి, షౌకత్ అలీ, ఇక్బాల్ పాల్గొన్నారు.




పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, పక్కన కలెక్టర్ రొనాల్డ్ రోస్, ఎస్పీ రెమా రాజేశ్వరి



మహబూబ్‌నగర్ : స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

నాగర్‌కర్నూల్‌లో 250 మీటర్ల జాతీయ జెండాను ఊరేగిస్తున్న విద్యార్థులు





నాగర్‌కర్నూల్ : మంత్రి జూపల్లి అందించిన రాయితీ ట్రాక్టరుపై మహిళా లబ్ధిదారు.. చిత్రంలో ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

జాతి పండగ.. మది నిండుగా

జాతీయ జెండాకు జనం జేజేలు పలికారు. జాతి పండగ స్వాతంత్ర్య దిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. మంగళవారం ఉమ్మడి జిల్లాలోని పల్లెపల్లెన మువ్వన్నెలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ, పార్టీ కార్యాలయాల దగ్గర మూడు రంగుల జెండా సగర్వంగా ఎగురుతూ ముచ్చట గొలిపింది. పార్టీ నేతలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాల వారు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి వందనం చేశారు. విద్యార్థులు ప్రభాత భేరీ నిర్వహించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు జాతీయ పండగలో పాలుపంచుకొన్నారు. కొత్తగా జిల్లాలు ఏర్పడిన తరవాత వచ్చిన వేడుకలు కావడంతో అధికారులు సైతం పెద్దఎత్తున ఉత్సవాలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే బృందం

మహబూబ్‌నగర్



మహబూబ్‌నగర్ : బ్రహ్మ మానసిక వికలాంగ విద్యార్థుల నృత్యం



మహబూబ్‌నగర్ : ఆకట్టుకున్న గురుకుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన



భారీ జాతీయ పతాకంతో విద్యార్థి



నాగర్‌కర్నూల్‌లో వైద్య శాఖ శకటం ప్రదర్శన

నాగర్‌కర్నూల్



నాగర్‌కర్నూల్ : నృత్యం చేస్తున్న అచ్చంపేట గిరిజన విద్యార్థులు



మహబూబ్‌నగర్ : శ్లోక పాఠశాల విద్యార్థుల జానపద నృత్యం

ఆకట్టుకున్న శకటాలు

మహబూబ్‌నగర్ పోలీసు కవాతు మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, పాలమూరు ఎత్తిపోతల పథకం, విద్యాశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ, అటవీశాఖ, ఆరోగ్యశాఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సహకార సంస్థ, పశుసంవర్ధకశాఖ, మిషన్ భగరీథ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖలతోపాటు 108, 104, పార్థీవ వాహనాల శకటాలు రూపొందించారు. వారి శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను రూపొందించారు. మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ శకటం వాహనంలో సాంకేతిక సమస్యతో ప్రదర్శనకు కొంత ఇబ్బంది వచ్చింది. వీటిలో అటవీశాఖ శకటానికి మొదటి, వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ద్వితీయ, పశుసంవర్ధక శాఖ శకటం తృతీయ బహుమతి అందుకున్నాయి. ప్రత్యేక బహుమతి జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ శకటానికి ఇచ్చారు.

- న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

తండ్రి కోరిక.. కుటుంబం వేడుక

ఏటా ఇంటి ఎదుట జెండావిష్కరణ

తండ్రి మాటతో మక్తల్ వినాయక్‌నగర్‌కు చెందిన ఓ పేద కుటుంబం ఏటా ఆగస్టు15న ఇంటి ఎదుట జెండా ఎగుర వేస్తూ వస్తున్నారు. మక్తల్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్య నర్సప్ప.. 1946లో ఆగస్టు 15న జెండా ఎగురవేయబోతే ఆయనను అరెస్టు చేసి ఆరు నెలలు జైలులో పెట్టారు. విడుదలైన తర్వాత 1947 నుంచి ఆయన ఇంటి ఎదుట 15 ఆగస్టు, జనవరి 26న జాతీయ జెండాను ఎగుర వేస్తున్నారు. 2000 సంవత్సరం ఏప్రిల్ 29న నర్సప్ప మృతి చెందారు. చనిపోక ముందు తన కుమారులకు జాతీయ పర్వదినాన ఇంటి ఎదుట జాతీయ జెండా ఎగురవేయాలని వారితో మాట తీసుకున్నారు. అప్పటి నుంచి ఆ కుటుంబ సభ్యులు తండ్రి కోరిక మేరకు 15ఆగస్టు, జనవరి 26న క్రమం తప్పకుండా ఇంటి ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించి పండుగ జరుపుకుంటున్నారు. మంగళవారం నాడు జండా ఎగురవేసిన అనంతరం నర్సప్ప కుమారులు నారాయణ, సత్యనారాయణ, నర్సింహులు మాట్లాడుతూ.. తమకు చిన్నపాటి మట్టిమిద్దె ఉందని ఇంత వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా పక్కా ఇల్లు మంజూరు చేయలేదన్నారు. తెరాస ప్రభుత్వం అయినా తమకు పక్కాఇల్లు మంజూరు చేయించాలని కోరారు.

- న్యూస్‌టుడే, మక్తల్



వనపర్తి : స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న నిరంజన్‌రెడ్డి, చిన్నారెడ్డి, కలెక్టరు, ఎస్పీ



కవాతు మైదానంలో ఆకట్టుకున్న చిన్నారి విన్యాసం

గద్వాల



10వ పటాలంలో జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ వేణుగోపాల్



మంత్రి తలసానికి గొంగడి, గొర్రె పిల్లను బహూకరించిన గొల్ల, కురవలు.. చిత్రంలో కలెక్టర్ రజత్‌కుమార్, ఎస్పీ విజయ్‌కుమార్

వనపర్తి



రైతు ఆత్మహత్యలపై 'శారద' విద్యార్థుల ప్రదర్శన



నృత్యం చేస్తున్న అలంపూర్ బాలికల కళాశాల విద్యార్థినులు



దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న 'నోబెల్' విద్యార్థులు





వనపర్తి : ఆత్మకూరు ఎంవీరామన్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



ఖిల్లాగణపురం కేజీబీవీ విద్యార్థుల విన్యాసాలు

హాయ్! బుజ్జీ!!



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

- అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- **వాడపర్తి నవచరణ రాయుడు,** గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- **పి.వి. రమణకుమార్,** చిలకలూరిపేట

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీల్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్ర్తన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- **సీహెచ్‌వీవీఎస్ మూర్తి,** పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- **కె. లావణ్య,** కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్


సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?





బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16



బృందాలుగా విభజించి కూర్చోబెట్టి బోధన చేయిస్తున్న దృశ్యం

● శిక్షణలకే పరిమితం ● మొక్కుబడిగా 60 రోజుల కార్యక్రమం

● కానరాని కరదీపికలు ● విద్యార్థుల్లో మార్పొచ్చేనా!

సర్కారు బడుల్లో 60 రోజుల ప్రత్యేక ప్రణాళిక శిక్షణలకే పరిమితం అయ్యాయి. 1వతేదీ నుంచి శిక్షణలో నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో ప్రతిబింబించాలి..కానీ అమలుకు సంబంధించి రోజు వారి కరదీపికలు (మాడ్యుల్స్) పాఠశాలలకు పంపించాలి. పదిహేను రోజులవుతున్నా సరఫరా కాలేదు. కరదీపికల ఆధారంగా ఏ రోజు ఏం బోధించాలో ఉంటుంది.. దాని ఆధారంగా తరగతిలో విద్యార్థులకు బోధన చేయాల్సి ఉంటుంది..దీంతో ఎవరికి తోచిన విధంగా వారు బోధన చేస్తూ మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

ప్రణాళిక లేని చదువులు

న్యూస్‌టుడే, మరికల్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,527 ప్రాథమిక పాఠశాలలు, 555 ప్రాథమికోన్నత, 577 ఉన్నత పాఠశాలలు ఉండగా వీటిలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలు నేర్పి వారిలో కనీస సామర్థ్యాలు పెంపొందించేలా ఎల్ఈపీ కార్యక్రమం ద్వారా 60 రోజుల ప్రణాళికను అమల్లోకి తీసుకొచ్చారు. దీనికి సంబంధించి రీసోర్సు పర్సన్‌లకు శిక్షణలు ఇచ్చిన అనంతరం మండలాల వారీగా ఉపాధ్యాయలకు శిక్షణలు ఇచ్చారు. శిక్షణలతో పాటు ప్రణాళికకు సంబంధించి మాడ్యుల్స్(రోజువారి కరదీపిక)లను పంపిణీ చేయాలి. కాని శిక్షణలు పూర్తయిన తర్వాత సరఫరా చేస్తామని అధికారులు చెప్పారు. కాని నేటికీ మాడ్యుల్స్ అందలేదు. దీంతో ఉపాధ్యాయులకు తోచింది చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. ఆసక్తి ఉన్న కొంత మంది ఉపాధ్యాయులు చరవాణిలకు వచ్చే వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన వాటి ప్రకారం ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు.

పరిస్థితి ఇలా : ప్రణాళికను అమలు చేసేందుకు గాను ముందుగా అన్నీ బడుల్లో విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలను నిర్వహించారు. తరగతుల వారీగా విద్యార్థులకు వచ్చిన మార్కులను బట్టి బాగా చదివే విద్యార్థులను, చదవని విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపులో 20 మంది విద్యార్థుల చొప్పున ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలు ఉపాధ్యాయులు కూడా తీసుకున్నారు. మాడ్యుల్స్ ఆధారంగా ఉదయం సమయంలో ప్రాథమిక బడుల్లో రెగ్యులర్ పాఠాలు చెబుతూ మధ్యాహ్నం సమయంలో 5, 6, 7 పిరియడ్‌లలో పాఠ్యాంశాల వారీగా ప్రణాళికలో భాగంగా బోధన చేయాలి. అలాగే ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ పాఠాలతో పాటు మధ్యాహ్నం సమయంలో 6, 7, 8 పిరియడ్‌లలో ప్రణాళిక అమలు చేయాలి. రోజువారి విద్యార్థి ప్రగతిని దస్త్రంలో నమోదు చేయాల్సి ఉంటుంది.

త్వరగా అందించాలి.. : 60 రోజుల ప్రణాళికకు సంబంధించి శిక్షణలు ఇచ్చారు. కాని అమలుకు సంబంధించి మాడ్యుల్స్ అందితేనే ఉపాధ్యాయులు పక్కాగా బోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం వెంటనే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి. మాడ్యుల్ అందకపోవడంతో ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఒత్తిడికి లోనవుతున్నారు.

- మురళీకృష్ణ, జీహెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు, మహబూబ్‌నగర్

వారంలోపు రావచ్చు.. : 60 రోజుల ప్రణాళికకు సంబంధించి మాడ్యుల్స్‌ను ముద్రిస్తున్నారు. వారంరోజుల్లో అందనున్నాయి. ఇది వరకు బేస్‌లైన్ పరీక్షలు చేపట్టి గ్రూపులను చేయమని చెప్పాం. దీనికి సంబంధించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాం. ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశలోనే చదవడం, రాయడం చేయాలి. అమలు కాని పక్షంలో ఉపాధ్యాయులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

- హేమచంద్రుడు, ఏఎంవో, మహబూబ్‌నగర్

పాముకాటుతో చిన్నారి మృతి



చిన్నారి మృతదేహం

పాలవాయి(మల్దకల్), న్యూస్‌టుడే : పాముకాటుతో మూడు నెలల చిన్నారి మృతిచెందిన సంఘటన మల్దకల్ మండలం పాలవాయిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. రంగస్వామి, మునెమ్మ దంపతులు, వారి కుమారుడు సోమవారం రాత్రి పడుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున చిన్నారిని పాముకాటు వేయగా వారు గుర్తించారు. పామును చంపి బాలున్ని వైద్యం కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహిస్తుండగానే మృతిచెందాడు. తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. సర్పంచి నారాయణమ్మ, కాంగ్రెస్ నేత రాములు పరామర్శించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృత్యువాత



బెస్త బాలస్వామి (పాతచిత్రం)

ఖిల్లాగణపురం, న్యూస్‌టుడే : విద్యుత్తు మోటారుకు తేలి ఉన్న తీగకు విద్యుత్తు సరఫరా కావడంతో వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్సై చంద్రమౌళి తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బెస్త బాలస్వామి(32) ఇంటిపైనున్న ట్యాంకులోకి నీరు ఎక్కించేందుకు విద్యుత్తు మోటారును ఏర్పాటు చేస్తుండగా.. ఒక దగ్గర తీగ తేలి ఉండటంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు మొదట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కణ్నుంచి మహబుబ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధరించారు. సంఘటనపై బాలస్వామి భార్య అనిత చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. శవపంచనామా అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించామన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మద్దిమడుగు(అమ్రాబాద్), న్యూస్‌టుడే : కుటుంబ కలహాల కారణంగా ఓ మహిళ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పదర మండలం మద్దిమడుగులో సోమవారం రాత్రి చోటు చేసుకొంది. అమ్రాబాద్ ఎస్సై జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం మద్దిమడుగు గ్రామానికి చెందిన రాగి శ్రీనివాసులు, రజిత (30) దంపతులు మద్దిమడుగులో వ్యాపారం చేసుకొంటు జీవిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంత కాలంగా కుటుంబ కలహాలు చోటుచేసుకొన్నాయి. దీంతో విసిగి పోయిన రజిత సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో అందరు పడుకున్నాక ఇంట్లో చీరతో ఉరివేసుకొన్నారు. భర్త శ్రీనివాసులు, కుమారుడు గమనించి కిందికి దించేలోపే ఆమె మృతి చెందారు. భర్త వేధింపులు భరించలేకే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందంటూ రజిత తండ్రి భిక్షమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పంచనామ అనంతరం అమ్రాబాద్‌లో శవపరీక్ష చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.

చిట్టెం నర్సిరెడ్డికి నివాళి



నర్సిరెడ్డి , వెంకటేశ్వరరెడ్డి ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న డీకే అరుణ

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడలోని సీఎన్ఆర్ ఘాట్ వద్ద మంగళవారం దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వరరెడ్డికి పలువురు నాయకులు నివాళులర్పించారు. మాజీ మంత్రి, గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, తెరాస జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి వేర్వేరుగా ఆయా కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించారు.. వారితో పాటు డీసీఎంఎస్ ఛైర్మన్ నిజాంపాషా, జిల్లా ఏపీవోల సంఘం అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి, ధన్వాడ విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, పేట మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మక్తల్, నారాయణపేట, గద్వాల నియోజకవర్గాలకు చెందిన పలువురు తెరాస, కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. మొదట బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు అనంతరం ఘాట్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.



నివాళి అర్పిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి కుటుంబికులు, శివకుమార్‌రెడ్డి

సెప్టెంబరు 1 నుంచి సామూహిక సెలవు : సీపీఎస్ ఈఏ

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్‌సీపీఎస్‌ఈఏ) జిల్లా అధ్యక్షుడు బాలస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఆ సంఘం ఉద్యోగులతో కలిసి ఖిలాపత్ దివస్ సామూహిక సెలవు గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను నిరసిస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేస్తామని, ఆ రోజు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు మహమూద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు యాద్గిర్ జనార్ధన్‌రెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి, గోవింద్‌రెడ్డి, రఘువీర్ పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాలకు

నీటి విడుదలను నిలిపివేయండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : జూరాల ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదలను వెంటనే నిలిపివేయాలని ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు చుక్క లింగారెడ్డి, గౌరవ అధ్యక్షుడు హరిశ్చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆత్మకూర్ పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం వారు విలేఖరులతో మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టుకు కర్ణాటకలోని ఎగువ ప్రాంతం నుంచి కేవలం 2,412 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలవుతున్న క్రమంలో ప్రాజెక్టు నుంచి భీమా, నెట్టెంపాడ్, కోయిలసాగర్ ఎత్తిపోతల పథకాలకు 4,762 క్యూసెక్కుల నీటిని తోడిపోస్తుండడంతో ఆయకట్టు కింద పంటలను సాగుచేసిన రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగే పరిస్థితి ఉంటుందని వారు వివరించారు. ఎగువ ప్రాంతం నుంచి అదనంగా వరదనీరు విడుదలైతే ఎత్తిపోతల పథకాలకు జూరాల నీటిని తరలించుకుపోతే అభ్యంతరం ఉండబోదని, ఇందుకు విరుద్ధంగా ప్రాజెక్టులో గరిష్ఠ నిలువనీటి మట్టాన్ని విస్మరించి, వ్యవహరించడంతో ప్రస్తుత ఖరీఫ్‌లో ఆయకట్టుకు సాగునీటి ఎద్దడి ఏర్పడి దుర్భర పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

నెలాఖరులోగా రూ.300 కోట్ల పంటరుణాలు

డీసీసీబీ ఛైర్మన్ వీరారెడ్డి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : నెలాఖరులోగా ఉమ్మడి జిల్లాలో రూ.300 కోట్ల పంట రుణాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని డీసీసీబీ ఛైర్మన్ వీరారెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు స్థానిక సహకార బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆత్మకూరు డీసీసీబీలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్‌లో డీసీసీబీతో పాటు, సహకార సంఘాల ద్వారా రూ.200 కోట్ల పంట రుణాలను పంపిణీ చేశామని, ఖరీఫ్ ముగిసే నాటికి లక్ష్యానికి మించి అదనంగా పంట రుణాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రూ. 60 కోట్ల మేర రైతులకు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించిన క్రమంలో టెస్కాబ్, నాబార్డ్ ఆధ్వర్యంలో రూ.వంద కోట్ల మేర దీర్ఘకాలిక రుణాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నిర్దేశించిన మేరకు రాష్ట్రంలోని అన్ని సహకార బ్యాంకులు, సహకార సంస్థల్లో దస్త్రాలు, ఆర్థిక లావాదేవీలను కంప్యూటరీకరించే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఈ ప్రక్రియ సెప్టెంబర్ చివరి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఇటీవలే జిల్లాలో ఆరు ఏటీఎం కేంద్రాలను ప్రారంభించిందని, మరో రెండు నెలల్లో అన్ని డీసీసీబీల్లో ఏటీఎంలు, సహకార సంఘాల్లో మినీ ఏటీఎంలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలో లక్ష మంది రైతులకు రూపే కార్డులను పంపిణీ చేయనున్నామన్నారు. కార్డుల ముద్రణ సాగుతోందని, అక్టోబర్‌లో పంపిణీ పూర్తి చేయనున్నామన్నారు. బ్యాంకు ద్వారా విద్యార్థుల ఉన్నత విద్యకు రుణాలను మంజూరు చేసే అంశం పరిశీలిస్తున్నామన్నారు. సమావేశంలో సీఈవో వెంకటస్వామి, డీసీసీబీ డైరెక్టర్ చుక్క లింగారెడ్డి, విండోల అధ్యక్షులు కృష్ణమూర్తి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న వీరారెడ్డి

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: 11 సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు



ఉద్యోగాలు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: **2 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

* మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
* అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
* ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: **31 ఆగస్టు**

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: **22 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.


From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):



21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)



అశ్లీల చిత్రాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న విద్యార్థినులు

అశ్లీల చిత్రాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలి

పాలమూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అశ్లీల చిత్రాలను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అలాంటి చిత్రాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చైతన్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సమీపంలో ప్రధాన రహదారిపై సంతకాల సేకరణ చేపట్టారు. అంతర్జాలంలో అశ్లీల సైట్ల వల్ల యువత పెడదారి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి సంతకాలను సేకరించి ప్రభుత్వానికి, సెన్సార్ బోర్డుకు పంపుతామన్నారు. కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దీప్తి, నాయకురాళ్లు దీపిక, భావన, మహేశ్వరీ, సునీత, పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కస్తూర్బా విద్యార్థిని మృతి



కరుణ

వడ్డేపల్లి(శాంతినగర్), న్యూస్‌టుడే : వడ్డేపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కరుణ (16) మూడు రోజుల కిందట జ్వరం రావడంతో ప్రిన్సిపల్ పద్మావతి బాలిక మేనమామలకు సమాచారం ఇచ్చారు. వారు చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక సోమవారం రాత్రి మృతి చెందింది. బాలిక తల్లిదండ్రులు వెంకటన్న, బీమేశ్వరి ఇద్దరు గతంలో మరణించారు. మేనమామలు మాసన్న, మద్దిలేటి సంరక్షణ బాధ్యత చేపట్టి చదివిస్తున్నారు. బాలిక మృతితో కొంకల గ్రామంలో విషాదం నెలకొంది.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంతసాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO — ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ



ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, శివ్వంపేట

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

● వలసల జిల్లాగా పేరుగాంచిన పాలమూరులో ఉపాధి పనులు మాత్రం జాబ్ కార్డులకు అనుగుణంగా కల్పించడం లేదు. ఈ పరిస్థితి మారాలి. పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలి.

- రాష్ట్ర అధికారుల నుంచి జిల్లా ఉన్నతాధికారుల వరకు ఎవరు సమావేశం నిర్వహించినా, వీసీలో మాట్లాడినా పేర్కొనే అంశాలు.

● *వరుస వర్షాభావ పరిస్థితులు.. సాగు ముందుకు సాగక రైతన్న, పని దొరకక కూలి సతమతమవుతున్నారు.. కాని ఉపాధి హామీ పనులేమో కల్పించకపోవడానికి కారణమేమనుకుంటున్నారా.. వ్యక్తిగత పథకాలు పొందాలంటే కూడా ఉపాధి జాబ్ కార్డులు తప్పనిసరి కావడంతో కార్డులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. ఆ లబ్ధిదారులు ఆ పథకాలు అందిపుచ్చుకున్నాక కార్డులు రద్దు చేయించుకోకపోవడంతో లక్ష్యం ఎక్కువ.. పని కల్పించింది తక్కువగా కనిపిస్తోంది..*

కార్డులు ఎక్కువ.. కూలీలు తక్కువ



- వ్యక్తిగత పథకాలకు జారీ చేసినవి రద్దు చేయని వైనం
- గణాంకాల్లో అధికం.. సాధించాల్సిన లక్ష్యం సుదూరం

జిల్లా పేరు	జాబ్‌కార్డులు	కూలీలు	పనికి రానివారి కార్డులు
మహబూబ్‌నగర్	2,70,268	1,42,439	1,27,829
నాగర్‌కర్నూల్	1,84,402	1,00,748	83,654
వనపర్తి	1,39,006	84,978	54,028
జోగులాంబ గద్వాల	1,44,854	88,280	56,574
మొత్తం	**7,38,530**	**4,16,445**	**3,22,085**

న్యూస్‌టుడే, పాలమూరు

ఉమ్మడి జిల్లాలో ఉపాధి హామీ పనులు 2006- 07లో ప్రారంభమయ్యాయి. నాటి నుంచి నేటి వరకు ఉపాధి హామీ జాబ్ కార్డులను జారీ చేస్తున్నారు. కాని పనులు పూర్తయిన వారి నుంచి జాబ్ కార్డులను తీసుకొని వాటిని రద్దు చేయడం లేదు. దీంతో జాబ్ కార్డులు గుట్టలు గుట్టలుగా పెరిగిపోతున్నాయి. వచ్చే కూలీల కంటే ఎక్కువగా కార్డులు ఉండడంతో చేయాల్సిన లక్ష్యానికి చేరుకోలేక పోతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లాలు 16శాతం కంటే తక్కువ పని దినాలు కల్పించి చివరి స్థానాల్లో ఉంటున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 7,38,530 జాబ్ కార్డులు ఉన్నాయి. కాని పనులకు వచ్చే వారు 4,16,445 మంది మాత్రమే. 3,22,085 జాబ్ కార్డులు వివిధ పనుల కోసం పొందినవే. వీరు ఉపాధి పనులకు హాజరు కారు. ఉపాధి నిబంధనల ప్రకారం జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలను కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద రైతులు, వ్యాపారులు, ఇతరులు తమ వ్యక్తిగత అవసరాల కోసం కూడా ఉపాధి హామీ నుంచి జాబ్ కార్డులు పొందుతున్నారు. తమ పని పూర్తయిన తరవాత సంబంధిత మండల ఏపీవోకు కాని, గ్రామంలో ఉండే క్షేత్ర స్థాయి సహాయకునికి తమ జాబ్ కార్డులను ఇస్తే వాటిని రద్దు చేస్తారు. కాని ఈ ప్రక్రియ జిల్లాలో కొనసాగడం లేదు.

సొంత పనుల కోసం : వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడుగుంతలను నిర్మించాలన్నా... తమ పొలంలో టేకు మొక్కలను పెంచాలన్నా... తప్పనిసరిగా జాబ్ కార్డులు ఉండాలి. ఆ జాబ్ కార్డులు ఉంటేనే అవి మంజూరవుతాయి. ఉమ్మడి జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు తమ ఇళ్లలో పూర్తి చేసుకున్న వారు అనేక మంది ఉన్నారు. అలాంటి వారు తిరిగి ఉపాధి పనులకు వెళ్లరు. వారు మరుగుదొడ్లను, ఇంకుడు గుంతలను నిర్మించుకున్న తరవాత కూడా తమ వద్దనే జాబ్‌కార్డులను పెట్టుకుంటున్నారు. అదేవిధంగా చిన్న, సన్నకారు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో టేకు మొక్కలను పెట్టుకోవడానికి జాబ్ కార్డులు తెచ్చుకుంటారు. వారు కూడా రెండేళ్లు వాటిని వినియోగించుకున్న తరవాత జాబ్‌కార్డులు వృథాగానే ఉంటున్నాయి. రైతులు కూడా వాటిని వాపసు ఇవ్వడం లేదు.

అనవసర జాబ్ కార్డులను తొలగిస్తాం

ఉమ్మడి జిల్లాలో అనవసర జాబ్‌కార్డులు ఉపాధి హామీ పథకంలో ఉన్నమాట వాస్తవమే. వాటిని తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం హరితహారం కార్యక్రమంపై దృష్టి పెట్టాం. తరవాత జాబ్‌కార్డులపైనే దృష్టి పెడతాం, అంతేకాకుండా వాటికి ఆధార్ కార్డులను అనుసంధానం చేస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తయిన తరవాత ఎన్ని జాబ్ కార్డులు పనికి రానివారివి ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- జగదీశ్వర్‌రెడ్డి, డీఆర్‌డీవో

కార్డులే అధికం... కనిపించని కూలీలు : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీలో పని చేయడానికి కావాల్సిన జాబ్ కార్డులే అధికంగా ఉన్నాయి. కూలీల సంఖ్య చాలా తక్కువ ఉన్నాయి. ఐదు వంతుల కార్డులలో మూడు వంతులు కూలీలు ఉండగా, రెండు వంతుల జాబ్‌కార్డులకు కూలీలు లేకుండా ఉన్నాయి. వివిధ జిల్లాలో ఉపాధి కూలీలు, జాబ్ కార్డులు ఇలా ఉన్నాయి.

కూలీల పనిదినాల పరంగా చూస్తే.. : ఉమ్మడి జిల్లాలో కూలీలకు కల్పించిన పని దినాలను బట్టి చూస్తే 36 శాతం పని దినాలను కల్పించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. కాని అన్ని జాబ్ కార్డులను బట్టి చూస్తే 16 శాతం కంటే తక్కువగా పని దినాలు కల్పించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఉపాధి పనులకు వచ్చే కూలీల వరకు తాము బాగా పని దినాలను కల్పిస్తున్నాయని, కాని అధికారులు మాత్రం తమపై చర్యలకు సిద్ధమవడం దారుణమని క్షేత్రస్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది వద్ద జాబ్‌కార్డులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని ఉపాధి హామీ పథకం సంఘం నాయకులు తమ అభిప్రాయపడుతున్నారు. కూలీల జాబ్‌కార్డులకు పనులు కల్పించిన దాని వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో 36.74శాతం పని దినాలను కల్పిస్తే, నాగర్‌కర్నూల్ జిల్లాలో 35.96 శాతం పని దినాలు, వనపర్తి జిల్లాలో 42.33 శాతం, జోగులాంబ గద్వాల జిల్లాలో 36.96శాతం పని దినాలను కల్పించారు. కాని అన్ని రకాల జాబ్‌కార్డుల పరంగా చూస్తే మాత్రమే తక్కువ శాతం పని దినాలను మాత్రమే కల్పించారు.

పాలమూరు ఇసుక ప్రారంభం

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా యంత్రాంగం కొత్తగా తీసుకువచ్చిన పాలమూరు ఇసుక కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్మన్ బండారి భాస్కర్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు ప్రారంభించారు. కొత్తగా ప్రవేశ పెడుతున్న ఈ విధానం గురించి కలెక్టర్ ప్రజాప్రతినిధులకు వివరించారు. గృహ నిర్మాణాలతోపాటు వాణిజ్య అవసరాలకు ఇసుకను సరఫరా చేసేందుకు ఈ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. **www.palamoorsand.com** అనే ప్రత్యేక వెబ్‌సైట్‌లో డబ్బులు చెల్లించి ఇంటి చిరునామా, చరవాణి నంబరు ఇస్తే ఇంటి వద్దకే ఇసుక వచ్చే విధంగా విధానం రూపకల్పన చేసినట్లు తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులకు పూర్తి పారదర్శకంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇసుక కొరత సమస్య రాదని, ప్రజలకు సైతం ఉపయోగకరంగా విధానం ఉంటుందని చెప్పారు.

డీసీసీబీలో జెండావందనం



సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : అన్నదాతలకు సకాలంలో రుణాలను అందించాలని జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్ కె. వీరారెడ్డి పేర్కొన్నారు. వారికి నిజమైన సేవల్ని ఉద్యోగులు అందించాలని ఆయన చెప్పారు. మంగళవారం ఆయన డీసీసీబీలో జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చెసిన సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఈవో వెంకటస్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మెన్ రాజేశ్వర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో మార్కెట్ కమిటి డైరెక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత, పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి దుర్గయ్య, విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ రాముడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్రమాణాలతో కూడిన విద్యకు ప్రయత్నం : వీసీ



జాతి నేతల చిత్రపటాలకు పూజ చేస్తున్న వీసీ ఆచార్య రాజారత్నం

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు విశ్వవిద్యాలయం ప్రయత్నిస్తోందని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజారత్నం అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట జాతీయ జెండాను అవిష్కరించి ఆయన మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించాలని కోరారు. ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు అవకాశాలు చాలా ఉన్నప్పటికి చాలామంది వినియోగించడం లేదని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పాండురంగారెడ్డిలతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు అందాలి



జెండాకు వందనం చేస్తున్న నాయకులు రాజేందర్‌రెడ్డి, రామకృష్ణరావు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వం అందదిస్తున్న సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి అన్నారు.

తెలంగాణ రాజకీయ ఐకాస, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను మహబూబ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో భవనంపై జాతీయ పతకాన్ని సంఘం అధ్యక్షుడు రామకృష్ణారావు ఎగురవేయగా, తెలంగాణ కూడలిలో ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రామాచారికి తితిదే ఉత్తమ సేవా పురస్కారం



తితిదే అధికారుల నుంచి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకుంటున్న ఉత్తరపల్లి రామాచారి, లక్ష్మీనారాయణ

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో భక్తిభావాలను పంచుతున్న జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. మంగళవారం తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తితిదే కార్యదర్శి ఎ. రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. రామాచారి గత 13 ఏళ్లుగా జిల్లాలో ధర్మప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లాలోని అనేక గ్రామాల నుంచి భజన మండళ్లను తిరుమల శ్రీవారి చెంతన అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనేలా కృషి చేశారు. జిల్లా నుంచి 350 భజన సంఘాలను తితిదేలో నమోదు చేయించారు. మరో 300 వరకు భజన మండళ్ల వివరాలను నమోదు చేయాల్సి ఉంది. చక్కటి విధి నిర్వహణతోపాటు జిల్లాలో విరివిగా ధార్మిక ప్రవచనాలను చేపడుతూ తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు అధికారుల నుంచి అభినందనలు అందుకున్నారు. అలాగే శ్రీవారి సేవకుడిగా విశిష్ట సేవలందించిన ధర్మ ప్రచారమండలి కార్యదర్శి లక్ష్మీనారాయణకు సేవా అవార్డును అందించారు. తితిదే డీడీపీఎం కార్యదర్శి దామోదరానాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. లక్ష్మీనారాయణ సొంతూరు మక్తల్. ఉద్యోగరీత్యా ప్రభుత్వ ఆర్థికశాఖలో డివిజినల్ అకౌంట్ అఫీసర్‌గా మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాకు చెందిన ఇద్దరికి తితిదే అధికారులు ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రదానం చేయటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



స్టాళ్లను తిలకించడానికి వస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ, నేతలు



గద్వాల : ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

అంబరాన్ని తాకిన మువ్వన్నెల సంబరం





అల్లూరి సీతారామరాజుగా చిన్నారి ప్రదర్శన

జిల్లా కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంత్రి శ్రీనివాస్ యాదవ్ అలంపూర్ నుంచి ఉదయం 8.50 గంటలకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. మంత్రికి జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ, జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్, సంయుక్త కలెక్టర్ సంగీత స్వాగతం పలికారు. మంత్రి గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూజలు చేశాక జాతీయ జెండాను ఆవిష్కరించారు. గద్వాల, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ల అధ్యక్షులు బండ్ల లక్ష్మీదేవి, విష్ణువర్ధర్‌రెడ్డిలను వేదిక మీదకు అహ్వానించారు. వారితోపాటు డీఆర్వో వేణుగోపాల్ ఆశీసులయ్యారు. వేడుకలకు జిల్లాలోని ఎమ్మెల్యేలు డీకే అరుణ, సంపత్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్లు, మండలాల ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ పోలీసు కవాతును తిలకించి వారి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ గంటపాటు మాట్లాడారు. వివిధ శాఖల స్టాళ్లను మంత్రి, అధికారులు పరిలించారు. లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు, ట్రాక్టర్లు, భూ పట్టాలను పంపిణీ చేశారు. **- న్యూస్‌టుడే, గద్వాల కలెక్టరేట్**



ఇటిక్యాల గురుకుల విద్యార్థి యోగ ప్రదర్శన



ఇటిక్యాల గురుకుల విద్యార్థుల విన్యాసాలు



గుజరాతీ వేషధారణలో చిన్నారుల నృత్యాలు



నృత్యం చేస్తున్న కళాశాల విద్యార్థినులు



గద్వాల : ఆటో యూనియన్ వద్ద ఎమ్మెల్యే డీకే అరుణ, పుర ఛైర్‌పర్సన్ కృష్ణవేణి తదితరులు

ఆకట్టుకున్న చిన్నారులు

గద్వాల కలెక్టరేట్ : విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సందేశం ఇవ్వటంతోపాటు ఆలోచింపజేశాయి. 'నోబుల్' పాఠశాల విద్యార్థులు జాతీయత సమగ్రత, దేశంలోని విభిన్న సంస్కృతులను చాటేలా వంద మంది విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన అలరింపజేసింది. బాలభవన్ గద్వాల విద్యార్థులు చెట్ల ప్రాధాన్యం వివరిస్తూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. బాలభవన్ విద్యార్థులు స్వాతంత్ర్య పోరాటాన్ని గుర్తుకు తెచ్చేలా ప్రదర్శన ఇచ్చారు. బ్రిలియంట్ విద్యార్థులు వందేమాతరం గీతానికి నృత్యం చేశారు. విశ్వేశ్వరయ్య విద్యార్థులు 'ఏ దునియా ఏ మేరా ఇండియా' పాటను ప్రదర్శించారు. ఇటిక్యాలలోని గురుకులం విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది. 'సరస్వతి' విద్యార్థులు పాడవోయి భారతీయుడా పాటకు ప్రదర్శన చేశారు. శారద విద్యార్థులు 'మట్టి మనుషులు' పేరుతో రైతుల కష్టాలను కళ్లకు కట్టారు. అలంపూర్ వసతిగృహం విద్యార్థినులు త్రివర్ణాలతో నృత్యాన్ని ప్రదర్శించారు. కేటీదొడ్డి కస్తూర్బా విద్యార్థులు జాతీయతను చాటే హిందీ పాటకు నృత్యం చేశారు.

ప్రథమ బహుమతి బాలభవన్ విద్యార్థుల నృత్యానికి లభించింది. రెండో బహుమతి ప్రగతి, మూడో బహుమతి నోబుల్, నాల్గో బహుమతి శారద విద్యార్థులకు లభించింది.



విభిన్న వేషధారణలో విద్యార్థుల నృత్యాలు